

ఎస్‌ఎఫ్‌ఐ ఆధ్వర్యంలో మోడల్ ఎప్సెట్, నీట్

ప్రజాశక్తి - తిరుపతి (మంగళం)

ఎస్‌ఎఫ్‌ఐ ఆధ్వర్యంలో ఏప్రిల్ 22, 23 తేదీలలో ఆఫ్లైన్‌లో నీట్ ను, 26-28 తేదీల్లో ఆన్లైన్‌లో ఎప్సెట్‌ను నిర్వహిస్తున్నామని ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు అక్బర్, భగత్‌రవి వెల్లడించారు. ఈ మేరకు సోమవారం కలెక్టర్ ఎస్.వెంకటేశ్వర్ చేతుల మీదుగా మోడల్ ఎప్సెట్, నీట్ పోస్టర్లను విడుదల చేశారు. ప్రతి సంవత్సరం రాష్ట్రవ్యాప్తంగా ప్రముఖ విద్యావేత్తల చేతుల మీదుగా తయారు చేసిన మోడల్ టెస్ట్ పేపర్లను రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థుల ద్వారా రాయిస్తున్నామన్నారు. మంచి స్కోర్ తెచ్చుకునేందుకు ఈ మోడల్ పరీక్షలు ఎంతో ఉపకరిస్తాయన్నారు. ఆసక్తి గల విద్యార్థులు 6281392799/8179492515 నంబర్లలో సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా ఉపాధ్యక్షులు వినోద్ కుమార్, నాయకులు రెడ్డి కుమార్, శివ పాల్గొనారు.

మా పిల్లలకు భద్రతేది..?

'విద్య'ను 'దూరం' చేస్తున్న ప్రభుత్వాలు
పాఠశాలల విలీనంపై తల్లిదండ్రులు బెంబేలు
వెళ్లేదారిలో రెండుమూడు మద్యం షాపులు
అమ్మాయిలను ఎలా పంపించగలం
జిల్లావ్యాప్తంగా కలెక్టర్‌కు వినతుల వెల్లువ

బిఎన్ కండ్రిగలో కాటూరు పాఠశాల విద్యార్థుల నిరసన

'విలీన' పర్వం
ఆగ్రహ స్వరం

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం)

ప్రతి ఒక్కరికీ విద్యను దగ్గర చేస్తామని ప్రగల్భాలు పలికే ప్రభుత్వాలు, విలీన ప్రక్రియతో వాస్తవానికి విద్యార్థులకు విద్యను దూరం చేస్తున్నాయి. కూటమి ప్రభుత్వం ప్రతి గ్రామ పంచాయతీలో మోడల్ స్కూలు ఏర్పాటు పేరుతో విద్యార్థులకు, ముఖ్యంగా విద్యార్థినులకు భద్రత లేకుండా చేస్తోంది. ప్రాథమిక పాఠశాలల్లో విద్యార్థుల శాతం తక్కువ పేరుతో, సమీపంలోని హైస్కూళ్లలో విలీనం చేయడానికి ప్రభుత్వం అధికారులపై ఒత్తిడి తీసుకొచ్చింది. అయితే విద్యార్థుల్లోనూ, తల్లిదండ్రుల కమిటీల్లోనూ ఈ నిర్ణయంపై తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది. తాజాగా కోటలో జరిగిన 'స్వర్ణాంధ్ర..స్వచ్ఛాంధ్ర' కార్యక్రమానికి హాజరైన కలెక్టర్ వెంకటేశ్వర్ కాళ్లపై స్థానిక నాయకులు పడి 'పుణ్యం ఉంటుంది.. నిర్ణయం మార్చుకోండి.. మా పాఠశాలను మా ఊళ్లోనే ఉంచుకోండి' అని వేడుకొన్నారు. సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదికకు జిల్లా నలుమూలల నుంచి తల్లిదండ్రులు, విద్యార్థులు పెద్దఎత్తున హాజరై కలెక్టర్‌కు తమ గోడు వినిపించేందుకు వచ్చిన వారిని 'ప్రజాశక్తి' పలకరించింది. వారంతా చెప్పింది ఒక్కటే మాట.. 'మా పిల్లలకు భద్రతేది' అని.. వెళ్లే దారిలో మద్యం షాపులుంటే ఆడపిల్లల్ని ఎలా పంపించగలమనేవి వారి సూటి ప్రశ్నలు.

విద్యార్థులు రైల్వేట్రాక్ దాటాలి
రామాపురం రాజేంద్ర, విద్యార్థిని తండ్రి, సూళ్లూరుపేట

ఎంతో ఘన చరిత్ర గలిగిన మా ఎంపీయుపి పాఠశాలను హైస్కూల్‌గా మార్పు చేయగలిగితే మా పిల్లలు క్షేమంగా మా ఊరికి దగ్గరలోనే స్కూల్‌కి వెళ్లి క్షేమంగా ఇంటికి వస్తారు. సూళ్లూరుపేట తాలూక ఆఫీసు ఎదురుగా ఉన్న రైల్వే ట్రాక్ వలన ప్రతినిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయి. చిన్నపిల్లలు ఇవతల నుండి అవతలికి రైల్వే ట్రాక్ దాటుకుని ఎలా వెళ్లగలుగుతారు. మా ఎంపీ యూపీ పాఠశాలకు హైస్కూల్ హోదా కల్పించండి లేదా ఉన్న వాటిని అలాగే కొనసాగించాలి. ఏదో స్కూల్లో విద్యార్థులను కలపడం వల్ల ప్రధానంగా భద్రతా సమస్యలను ఎదుర్కోవాల్సి వస్తుంది. విలీనం చేసే పాఠశాలకు మా గ్రామంలో ఉన్న పాఠశాలకు దాదాపు రెండు నుంచి మూడు కిలోమీటర్ల దూరం ఉంది. దారిలో రెండు మద్యం దుకాణాలు ఉన్నాయి. ఆడపిల్లలను ఎలా పంపగలం. జరగరానిది జరిగితే ఎవరు బాధ్యులు.

వర్షాలు వస్తే ఏరు దాటాలి... భద్రతే ఉండదు
టి.షణ్ముగం, సర్పంచి, కీలగరం పంచాయతీ, నారాయణవనం

ఎన్నో ఏళ్లుగా కీలగరం పంచాయతీలో విద్యార్థులు ఎంపియుపి స్కూల్లో విద్యను అభ్యసించి ఆ తరువాత నారాయణవనంకు వెళ్లి పై చదువులను చదివేవారు. కానీ ఏడు గ్రామాలకు సంబంధించిన విద్యార్థులు దాదాపు 179 మంది ఉన్న ఎంపీయుపి స్కూల్ ను మూసివేసి హైస్కూల్ హోదా కల్పించకుండా ఎక్కడో కలుపుతామంటే మా బిడ్డల భవిష్యత్తు ఏంటి. ఒక గ్రామ సర్పంచిగా ప్రజల బాధ్యత నాపై ఉంది.మా గ్రామంలోని ఎంపీయూపీ స్కూల్లో ఒకటి నుంచి ఐదో తరగతి వరకు ఉంచి ఆ తరువాత ఐదో తరగతి నుండి ఎనిమిదో తరగతి వారికి నారాయణ వనం మండలం నాగలేరులో ఉన్న పాఠశాలకు తరలించాలని విద్యాశాఖ అధికారులు భావిస్తున్నారు. అక్కడకు పోవడానికి సరైన దారి సౌకర్యం లేదు. పైగా వర్షం వచ్చిందంటే ఏరు పొంగుతుంది. పిల్లలు ఎలా దాటి పాఠశాలకు వెళతారో విద్యాశాఖ అధికారులు ఆలోచించాలి. పాఠశాలకు వెళ్లే క్రమంలో మద్యం దుకాణాల వలన పిల్లల భద్రతపై తీవ్ర ఆందోళన ఉంది.

మా గ్రామంలో పాఠశాలే మాకు భద్రం
సంధ్య, కాయం గ్రామం, తిరుపతి జిల్లా

మా ఊళ్లో ఎక్కువ మంది ఆడపిల్లలు ఉన్నారు. వడమాల పేట మండలం కాయం గ్రామంలో ఎంపీయుపి స్కూల్ ను హై స్కూల్ గా మార్పు చేసి మా పిల్లలను మా గ్రామంలోనే చదివించుకుంటే మాకు భద్రంగా ఉంటుంది. ఇప్పుడు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో సరిపడా పాఠశాలల్లో విద్యార్థులు ఉన్నా ఐదు కిలోమీటర్ల అవతల ఉన్న పత్తిపుత్తూరు (భోయిలగడ్డ)కు మార్పు చేయాలని ప్రయత్నాలు జరుగుతున్నాయి. పత్తి పుత్తూరు హైస్కూల్లో పదోతరగతి వరకు తరగతులు నడుస్తున్నాయి. కానీ కాయం గ్రామం నుండి అక్కడకు వెళ్లాలంటే సరైన రవాణా సౌకర్యము లేదు. పైగా మార్గమధ్యంలో మద్యం షాపులు ఉన్నాయి. ప్రస్తుతం ఆడపిల్లలపై జరుగుతున్న అఘాయిత్యాలకు సాహసించి మా పిల్లలను అంత దూరం పంపించలేం. అల్లారు ముద్దుగా పెంచుకొని మంచి చదువు అందించాలని కోరికగా పెట్టుకున్న మాకు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం కంటిమీద కునుకు లేకుండా చేస్తుంది.

పిల్లల్ని పంపకుండా..మధ్యాహ్న భోజనం తినకుండా...

ప్రజాశక్తి -బుచ్చినాయుడు కండ్రిగ.

'మా బడిని మేం వదులుకునే ప్రసక్తే లేదు.. అమెరికాలో ఉన్న కాటూరు గ్రామస్తులైన రాజ్‌రెడ్డి దాదాపు 50 లక్షలు వెచ్చించి పిల్లలు ప్రార్థన జరుపుకోడానికి ఓ పెద్ద హాలు, డైనింగ్ హాలు, డైనింగ్ టేబుల్స్ వంటి మౌలిక సౌకర్యాలు కల్పించారు. పిల్లలకు, ఉపాధ్యాయులకు కావాల్సిన ఫర్నిచర్, కంప్యూటర్, పిల్లలకు ట్యాబ్స్ తీసిచ్చారు. అలాంటి పాఠశాలను 'డి' గ్రేడ్ చేసి మోడల్ ప్రైమరీగా మార్చి 6, 7, 8 తరగతులను ఐదు కిలోమీటర్ల దూరంలోని పల్లమాల ఉన్నత పాఠశాలకు పంపేలా ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని మేమంతా వ్యతిరేకిస్తున్నాం' అని తల్లిదండ్రులు సోమవారం ధర్నా నిర్వహించారు. వారం రోజులుగా నిరసన కార్యక్రమాలు జరుగుతూనే ఉన్నాయి. మండల విద్యాశాఖ అధికారికి రెండుసార్లు వినతిపత్రం ఇచ్చారు. అయినా పట్టించుకోకపోవడంతో సోమవారం తల్లిదండ్రులు పిల్లల్ని పాఠశాలకు రానీకుండా రోడ్డుపై కూర్చుని నిరసన తెలిపారు. ఎంపిడిఒ, పోలీసు అధికారులు నచ్చజెప్పినా పట్టించుకోలేదు. ఎంఎల్ఎ మంగళవారం వస్తారని చెప్పి ఒప్పించి పంపించారు. పిల్లల్ని స్కూలుకు పంపకుండా, భోజనానికి పంపకుండా నిరసన తెలిపారు. ఎటువంటి పరిస్థితుల్లోనూ దూరంగా ఉన్న పాఠశాలకు పంపించేది లేదని ఎంఇఒకు తెగేసి చెప్పారు. ప్రాథమికోన్నత పాఠశాలగా ఉంచడానికి డిఇఒకు చెప్పి ఒప్పిస్తామని తల్లిదండ్రులకు హామీ ఇవ్వడంతో పిల్లల్ని మధ్యాహ్న భోజనానికి పంపించారు.

వక్ఫ్ సవరణ చట్టం...
రద్దయ్యేవరకూ పోరాటం

కలెక్టర్‌కు 'లౌకిక రాజ్యాంగ పరిరక్షణ వేదిక' వినతి



ప్రజాశక్తి - తిరుపతి టౌన్

కేంద్రంలో కొనసాగుతున్న నరేంద్ర మోడీ ప్రభుత్వం ముస్లిం మనోభావాలకు వ్యతిరేకంగా ఒక పథకం ప్రకారం మైనార్టీలకు తీరని అన్యాయం చేస్తోందని, అందుకు నిదర్శనమే బడా కార్పొరేట్ కంపెనీలకు వక్ఫ్‌బోర్డు ఆస్తులను అప్పజెప్పడానికి వక్ఫ్ బోర్డ్ కమిటీ లోకి ముస్లింలుకాని ఇతరులను తీసుకొచ్చే విధానాన్ని చేస్తోందని లౌకిక రాజ్యాంగ పరిరక్షణ వేదిక వక్తలు ఉద్ఘాటించారు. నరేంద్రమోడీ ఈ బిల్లును ఉపసంహరించుకునేంత వరకూ దేశవ్యాప్తంగా ఉద్యమాలు కొనసాగుతూనే ఉంటాయని హెచ్చరించారు. తిరుపతి జిల్లా కలెక్టరేట్ ఎదుట సిపిఎం ,సిపిఐ, ఆర్.పి.ఐ ,సిపిఐ (ఎంఎల్), కాంగ్రెస్, వైకాపా, ముస్లిం సంస్థల ఆధ్వర్యంలో భారీ స్థాయిలో నిరసన కార్యక్రమం జరిగింది. అనంతరం జిల్లా కలెక్టర్ డాక్టర్ :వెంకటేశ్వర్‌కు డిమాండ్లతో కూడిన వినతి పత్రం ఇచ్చారు.

సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు హరినాథ రెడ్డి మాట్లాడుతూ దేశంలో హిందువులు, ముస్లింల మధ్య గొడవలు సష్టించి లబ్ధి పొందేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రయత్నిస్తోందన్నారు. హిందువులకు సంబంధించిన బోర్డులలోకి ముస్లింలను సభ్యులుగా చేర్చుతారా? అని ప్రశ్నించారు. సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు కందారపు మురళి , ముస్లిం మైనార్టీ నాయకులు షఫీ అహ్మద్ ఖాదిరి, కాంగ్రెస్ పార్టీ నాయకులు యార్లపల్లి గోపి మాట్లాడుతూ వక్ఫ్ పరిధిలో ఉండే భూములను మోడీ ప్రభుత్వం బలవంతంగా లాక్కొని బడా కార్పొరేట్ కంపెనీలకు కట్టబెట్టేందుకు కుట్రలు చేస్తోందన్నారు. దీనిని దేశంలోని వామపక్ష పార్టీలు ,కార్మిక సంఘాలు భారీ స్థాయిలో తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయన్నారు. ముస్లిం సోదరులు ఐక్యంగా ఉండి సవరణ చట్టం రద్దు అయ్యే వరకు పోరాటం కొనసాగించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో లౌకిక రాజ్యాంగ పరిరక్షణ వేదిక కన్వీనర్ పి అంజయ్య, సిపిఎం జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు ,సిపిఐ జిల్లా కార్యదర్శి పి మురళి, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ నాయకులు పి వెంకటరత్నం, అంకయ్య, లోకేశ్వర్ రెడ్డి ,వైకాపా నాయకులు ఇమ్రాన్ బాష, ముస్లిం పెద్దలు మొహమ్మద్ ఇసాక్, ఏటీకే మాలిక్ రఫీ హిందూస్తానీ, జాఫర్ పులి, తిరుపతి కో-ఆపరేటివ్ టౌన్ బ్యాంక్ డైరెక్టర్ ఖాసీం సాహెబ్ అలియాస్ చోటా భాయ్ పాల్గొన్నారు.

'వక్ఫ్ ఆస్తులు' యావత్ ముస్లిం సమాజానికి చెందినవి

గూడూరు టౌన్ : వక్ఫ్ ఆస్తులు యావత్ ముస్లిం సమాజానికి సంబంధించినవని, ఏ ఒక్కరి వ్యక్తిగత ఆస్తులు కావని, వీటిని సంరక్షించడానికే వక్ఫ్ చట్టం ఉందని తిరుపతి జిల్లా గూడూరు ప్రాంతీయ కార్యదర్శి జోగి.శివకుమార్ తెలియజేశారు. తిరుపతి జిల్లా గూడూరు లో సోమవారం పెద్ద మసీదు, మున్సిపల్ కార్యాలయం, జడ్పీ హైస్కూల్ రోడ్, పెద్ద బజారు సెంటర్, మార్కెట్ సెంటర్, తదితర ప్రాంతాల్లో "ప్రజాశక్తి దినపత్రిక ప్రచురించిన వక్ఫ్ ప్రత్యేక సంచికలను అందజేశారు. సి.ఐ.టి.యు పట్టణ అధ్యక్షులు బి.వి. రమణయ్య, ఎస్.కె జంషద్ అహ్మద్, పుట్టా.శంకరయ్య, ఎం.గౌతం కృష్ణ పాల్గొన్నారు.

ఉర్దూ స్కూల్‌ను ప్రైమరీలో విలీనం చేయొద్దు

రేణిగుంట: రేణిగుంటలో ఉండే ఉర్దూ స్కూల్ను ప్రైమరీ స్కూల్లో విలీనం చేయొద్దని సోమవారం ముస్లిం సంఘాల నేతలు ఎంపీడీవో విష్ణు చిరంజీవికి వినతిపత్రం ఇచ్చారు. ముస్లిం మైనార్టీ నాయకులు జీకే మునీర్ మాట్లాడుతూ పట్టణంలోని ఉర్దూ స్కూల్లో చదువుతున్న విద్యార్థులను మోడల్ ఇంగ్లీష్ మీడియం ప్రైమరీ స్కూలుకు బదలాయిస్తున్నారని, దీనివలన విద్యార్థుల

తల్లితండ్రులు మానసిక క్షోభకు గురవుతారన్నారు. ప్రస్తుతం ఉన్న ఉర్దూ స్కూల్‌ను ముస్లింలు అందరూ పోరాడి సాధించుకున్నారని తెలిపారు. వేరే పాఠశాలకు మార్చడం వల్ల విద్యార్థుల భవిష్యత్తు పూర్తిగా దెబ్బతింటుందన్నారు. జాకీర్ హుస్సేన్, రఫ్వీఉల్లా, సలీం తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 372 అర్జీలు

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం)

ప్రజా సమస్యల పరిష్కార వేదికకు వచ్చే జిల్లా నలుమూలల నుండి ప్రజల అర్జీలకు గడువులోపు తగిన పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్లో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో జిల్లా జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్, జిల్లా రెవెన్యూ శాఖ అధికారి నరసింహులుతో కలిసి ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ఎప్పటిలాగే రెవెన్యూ శాఖకు 260 అర్జీలు వచ్చాయి. రెవెన్యూ శాఖ అర్జీలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని పరిష్కారాలు చూపాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

సత్యవేడు మండల పరిధిలోని గ్రామాల భూములలో ల్యాండ్ పూలింగ్ నిర్వహించొద్దని, తమ భూములు కాపాడాలని జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్ కు ఆయా గ్రామాల ప్రజలు కలెక్టరేట్లో వినతులు సమర్పించారు. అలానే నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ ది బ్లైండ్ సంఘానికి కార్యాలయ భవనం నిర్మించుకోవడానికి 10 సెంట్లు స్థలాన్ని కేటాయించాలని జిల్లా కలెక్టర్ కు ఆ సంఘం సభ్యులు వినతి ఇచ్చారు.

ప్రారంభమైన క్యాంటీన్.....

కొన్ని నెలలుగా జిల్లా కలెక్టరేట్ లోని క్యాంటీన్ మూతపడి ఉండడంతో కలెక్టరేట్ కు వివిధ పనుల కోసం వచ్చే ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, అందుకే ప్రజల ప్రయోజనార్థం క్యాంటీన్ ను పున ప్రారంభం చేశామని జిల్లా కలెక్టర్ తెలిపారు. జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్, డిఆర్ఓ నరసింహులుతో కలిసి కలెక్టర్ వెంకటేశ్వర్ క్యాంటీన్‌ను ప్రారంభించారు. నిర్ణయించిన ధరలకే క్యాంటీన్లో ఉదయం టిఫిన్, మధ్యాహ్న భోజనం, టీ కాఫీ వంటివి అందుబాటులో ఉన్నాయన్నారు.

తుడా ఉద్యోగిపై ఫిర్యాదు

ప్రజాశక్తి -తిరుపతి టౌన్

మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని శ్రీకష్ణ నగర్ లో తుడా ఉద్యోగి రోడ్డును కబ్జా చేసి ఆక్రమించుకున్నారని వారిపై చర్యలు తీసుకోవాలని సోమవారం కార్పొరేషన్ లో జరిగిన పీజిఆర్ఎస్ కార్యక్రమంలో ఫిర్యాదు చేశారు. తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన డయల్ యువర్ కమిషనర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కు 33 వినతులు వచ్చాయని డిప్యూటీ కమిషనర్ ఆమరయ్య తెలిపారు. ఫోన్ ద్వారా 9 మంది తమ సమస్యలు తెలుపగా, 24 మంది నేరుగా వచ్చి వినతులు సమర్పించారు. ఈ సందర్భంగా డిప్యూటీ కమిషనర్ మాట్లాడుతూ భూపాల్ హౌసింగ్ కాలనీ లో వెల్డింగ్ షాపు వలన వచ్చే శబ్దాలతో ఇబ్బందిగా ఉందని, అక్కారం పల్లిలో మూసివేసిన కాలువలు వినియోగంలోకి తేవాలని, కుక్కల బెడద తగ్గేలా చూడాలని, చంద్రశేఖర్ రెడ్డి కాలనిలో యూడీఎస్ కాలువ బ్లాక్ అవుతున్నది శాశ్వత పరిష్కారం చూపాలని, శ్రీకష్ణ నగర్ లో తుడా ఉద్యోగి రోడ్డు ఆక్రమించి గోడ కట్టారని, నీటి కనెక్షన్ లేకున్నా బిల్లు వస్తోంది పరిష్కరించాలని తదితర వినతులు అందాయన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి, సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్ ఉన్నారు.

తుడా అధికారి రోడ్డు కబ్జాపై డిప్యూటీ కమిషనర్ అమరయ్యకు ఫిర్యాదు

'మండే' కాలం.. జర జాగ్రత్త..!

సుదీర్ఘ ప్రయాణం యమ 'డేంజర్'

ప్రజాశక్తి - తిరుమల

మండు వేసవిలో సొంత వాహనాల్లో సుదీర్ఘ ప్రయాణం 'డేంజర్' అనే చెప్పాలి. అందునా తిరుమలకు అంటే మరింత జాగ్రత్తలు తప్పనిసరి. తాజాగా వారం రోజుల్లోనే తిరుమలకు వస్తున్న రెండు కార్లు దగ్ధం అయ్యాయి. వాహనాల్లో ఎవరూ లేకపోవడంతో ప్రాణ నష్టం జరగలేదు. కానీ రెండు కార్లు పూర్తిగా దగ్ధమయ్యాయి. కార్లు దగ్ధం కావడానికి కారణాలు ఏంటని నిపుణులను సంప్రదించగా తిరుమల ఘాట్‌రోడ్డులో అప్పటికే 500 కిలోమీటర్ల పాటు ప్రయాణించిన తరువాత అధిక వేడి వల్ల మంటలు అంటుకుంటాయి. కొన్ని మెకానిక్ సమస్యలు, పర్యావరణ పరిస్థితులు కారణం అవుతాయి.

సుదీర్ఘ ప్రయాణం

- 500 కిమీ లాంటి ప్రయాణం తర్వాత ఇంజిన్ ఆప్పటికే వేడిగా ఉంటూ ఒత్తిడిలో ఉంటుంది.
- తక్షణమే తిరుమల ఘాట్ పైకెక్కడం ప్రారంభిస్తే, ఇంజిన్, ట్రాన్స్‌మిషన్‌కు అధిక వేడి వస్తుంది.

కొండలు, వంకర రోడ్లు

- ఘాట్ రోడ్లకు అధిక ఇంజిన్ శక్తి అవసరం.
- డ్రైవర్లు ఎక్కువగా తక్కువ గేర్లను ఉపయోగిస్తారు, ఆర్‌పిఎం పెరిగి వేడి పెరుగుతుంది.
- దిగే సమయంలో తరచుగా బ్రేకింగ్ చేయడం వల్ల బ్రేక్ సిస్టమ్ వేడిగా మారుతుంది.

అధిక లోడుతో వెళ్ళే వాహనాలు

- తీర్థయాత్రలలో బరువు బ్యాగులు, ఎక్కువ మందిని తీసుకెళ్లడం సాధారణం.
- ఇది ఇంజిన్‌పై ఒత్తిడిని పెంచి వేడి సమస్యలకు దారితీస్తుంది.

పూర్ మెయింటెన్ వాహనాలు

- పాత వాహనాలు లేదా సరిగా సర్వీస్ చేయని వాహనాలలో

- కూలంట్ లీక్‌లు లేదా తక్కువ స్థాయి కూలంట్
- పాడైన రేడియేటర్లు లేదా ఫ్యాన్లు
- ఫాల్టీ థర్మోస్టాట్లు
- పాడిసిపోయిన ఇంజిన్ ఆయిల్ ..

ఇంధన లేదా ఎలక్ట్రికల్ సమస్యలు

- ఇంధన పైపుల లీక్‌లు లేదా షార్ట్ సర్క్యూట్లు తీవ్రమైన వేడి ఉన్నప్పుడు మంటలు రగిలే ప్రమాదం ఉంది.
- దీర్ఘ ప్రయాణం తర్వాత ఉష్ణోగ్రతలు, వైబ్రేషన్లు సమస్యలను పెంచుతాయి.

ఘాట్ ఎక్కిన వెంటనే వాహనాన్ని ఆపడం

- కొంతమంది డ్రైవర్లు ఘాట్ ఎక్కిన వెంటనే వాహనాన్ని ఆపి ఇంజిన్ ఆఫ్ చేస్తారు.
- దీని వలన ఫ్యాన్ పని చేయదు, వేడి బయటకు వెళ్లదు, ఫలితంగా హీట్ సోక్ జరిగి మంటలు రావచ్చు.

భద్రతా సూచనలు

- యాత్రకు బయలుదేరే ముందు బండిని సర్వీసింగ్ చేయించండి.
- ఇంజన్ ఆయిల్, కూలెంట్ ఆయిల్, బ్రేక్ ఆయిల్, ఏసీ ఆయిల్ తనిఖీ చేయించండి.
- రేడియేటర్ లీకేజీ తనిఖీ చేయడం .
- ఫ్యాన్ బెల్ట్ సరిచూసుకోవడం
- బ్యాటరీలో డిస్టిల్ వాటర్ తనిఖీ చేసుకోవడం, వైర్ల చుట్టూ చేరిన తుప్పు కడిగించుకోవడం.
- డ్రైవర్ ప్రతి రెండు గంటలకి ఒకసారి వాహనం ఆపి అయిదు నిమిషాల పాటు నడక చేయడం, స్వల్ప వ్యాయామం చేయడం, బాగా మంచినీరు తీసుకోవడం, టి మరియు అల్పాహారం సేవించడం చేయాలి..
- సెల్ ఫోన్ మాట్లాడడానికి దూరంగా ఉండాలి.
- వాహన డాష్‌బోర్డు మీద థర్మామీటర్, ఆయిల్ గేజ్ మీటర్ పరిశీలిస్తూ ఉండండి, ఏవైనా ఎర్ర బ్లింకర్ కనపడగానే, బండి ఆపి తనిఖీ చేసుకోవాలి.
- ఘాట్ ఎక్కే ముందు కనీసం 30 నిమిషాలు వాహనాన్ని విశ్రాంతి ఇవ్వండి.
- ఎక్కే సమయంలో ఏసీ ఆఫ్ చేయండి.
- కూలంట్, ఇంజిన్ ఆయిల్, బ్రేకులు బాగున్నాయో లేదో ముందే తనిఖీ చేయండి.
- బండి దిగే సమయంలో ఎక్కువగా బ్రేక్ వాడకుండా, ఇంజిన్ బ్రేకింగ్ వాడండి.

థ్యాంక్యూ... సిఎం సార్..!

చంద్రబాబు, లోకేష్ చిత్రపటాలకు పాలాభిషేకం

ప్రజాశక్తి - క్యాంపస్, క్యాంపస్

డీఎస్సీ అభ్యర్థుల ఆరేళ్ల కలను రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు, విద్యాశాఖామంత్రి నారా లోకేష్ సాకారం చేశారని ఏపీ స్పోర్ట్స్ అథారిటీ ఛైర్మన్ అనిమిని రవినాయుడు అన్నారు. కూటమి ప్రభుత్వం డీఎస్సీని విడుదల చేసి ఇది మంచి ప్రభుత్వం అని మరోసారి నిరూపించుకుందన్నారు. ఈ సందర్భంగా తిరుపతి ఆర్డీఓ ఆఫీసు ఎదుట డీఎస్సీ విడుదల సందర్భంగా డీఎస్సీ అభ్యర్థులు, టీఎన్ఎస్ఎఫ్ నాయకులతో కలిసి చంద్రబాబు, లోకేష్‌లకు కతజ్ఞతలు తెలియజేస్తూ వారి చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. 'థ్యాంక్యూ సీఎం సర్, లోకేష్ అన్న' అంటూ ప్లకార్డులు పట్టుకుని కతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తిరుపతి పార్లమెంట్‌టిఎన్ఎస్ఎఫ్ అధ్యక్షులు కొట్టే హేమంత్‌రాయల్, వెంకటేష్ యాదవ్, ఆర్‌కెనాయుడు, విష్ణు, గణేష్ పాల్గొన్నారు.

చంద్రబాబు ఉద్యోగాల కల్పతరువు

రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు ఉద్యోగాల కల్పతరువని టీడీపీ బీసీ విభాగం నాయకులు సోమవారం మీడియా ముఖంగా కొనియాడారు. ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం 16,347 పోస్టులతో మెగా డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేసి, ఎంపికైన అభ్యర్థులకు రెండు నెలల్లో పోస్టింగులు ఇచ్చేలా చర్యలు తీసుకుంటున్న చంద్రబాబు ప్రభుత్వానికి ఉపాధ్యాయ ఉద్యోగార్థులు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నారని అన్నారు. 2014-2019 మధ్యకాలంలో సీఎంగా 18 వేల ఉపాధ్యాయ పోస్టుల భర్తీ చేసిన చంద్రబాబునాయుడు లక్షలాది కుటుంబాలలో వెలుగులు నింపిన గొప్ప మానవతా మూర్తి అయ్యాడంటూ కొనియాడారు. డాక్టర్ ఉమేష్ రావు, మిన్నల్ రవి, మునిరాజా యాదవ్, కోట చంద్రశేఖర్, బిసి నాయకుడు కష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

ఎస్వీయూ డిగ్రీ పరీక్షలు రెండు రోజులు వాయిదా

ప్రజాశక్తి - క్యాంపస్

శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం పరిధిలో ఏప్రిల్ 22 , 23 తేదీల్లో ఆరంభం కావలసిన బి.ఏ, బి.కాం, బియస్సీ డిగ్రీ రెండవ, నాల్గవ సెమిస్టర్ పరీక్షలు అనగా మొదటి రెండు రోజులలో జరగాల్సిన సబ్జెక్టులను వాయిదా వేస్తున్నట్లు ఎస్వీయూ పరీక్షల నియంత్రణ అధికారి మూడే దామ్లా నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం పరిధిలో ఏప్రిల్ 22 నుంచి పరీక్షలు ప్రారంభం కావాల్సి వుంది. కొన్ని సాంకేతిక కారణాల రీత్యా వాయిదా పడ్డాయని, ఈ రెండు పరీక్షలను మే నెల 12 ,14 తేదీల్లో నిర్వహిస్తామని తెలిపారు. ఏప్రిల్ 24వ తేదీ నుంచి జరగవలసిన వివిధ సబ్జెక్టులు యథాతథంగా, ఆయా తేదీల్లోనే జరుగుతాయని, ఈ విషయాన్ని విద్యార్థులు గమనించాలన్నారు.

భూ సేకరణ పూర్తి చేయాలి

ప్రజాశక్తి - తిరుపతి టౌన్: వైజాగ్ చెన్నై ఇండస్ట్రియల్ కారిడార్ అభివృద్ధి పనులకు సంబంధించిన పెండింగ్ భూసేకరణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టర్, సమావేశ మందిరంలో జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్, సంబంధిత అధికారులతో కలిసి వైజాగ్ చెన్నై ఇండస్ట్రియల్ కారిడార్ అభివృద్ధి పనులలో భాగమైన పలు ఇండస్ట్రియల్ కారిడార్ సంబంధించిన భూసేకరణ పనులు, రోడ్డు తదితర అంశాలపై విసిఐసి, రెవెన్యూ, ఏపిఐఐసి , ఆర్ అండ్ బి శాఖల వారితో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తిరుపతి ఏపిఐఐసి జోనల్ మేనేజర్ విజయ భరత్ రెడ్డి, ఆర్ అండ్ బి ఎస్ ఈ మధుసూదన రావు, సంబంధిత మండలాల తాసిల్దారు , తదితరులు పాల్గొన్నారు.

క్రీడాకారులకు అభినందన

ప్రజాశక్తి - తిరుపతి టౌన్: జాతీయ స్థాయిలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా వారు నిర్వహించిన రెజ్లింగ్ హాకీ టోర్నమెంట్ లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన తిరుపతి ఎం.జి.ఎం పాఠశాలలో చదువుతున్న టీ ప్రణీత ఏడవ తరగతి, జ్యోతిర్మయి, మహాలక్ష్మి 8 వ తరగతి చదువుతున్న విద్యార్థులను జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో డీఈఓ కెవిఎన్ కుమార్, పాఠశాల హెచ్ఎం ముని, శారద , పి టి ప్రసన్న కుమారి పాల్గొన్నారు.

ఘనంగా పసుపులేటి జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి - తిరుపతి టౌన్: తిరుపతి, అనంతవీధి సర్కిల్లో జనసేన సీనియర్ నాయకులు ఆర్కాట్ కృష్ణప్రసాద్ ఆధ్వర్యంలో జనసేన పార్టీ ఉమ్మడి చిత్తూరుజిల్లా అధ్యక్షుడు డా.పసుపులేటి హరిప్రసాద్ జన్మదిన వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కార్పొరేటర్లు కుడితి సుబ్రహ్మణ్యం, నరసింహాచారి, నరేంద్ర, కూటమి నాయకులు ఆముదాల వెంకటేష్ , సుబ్బు యాదవ్ , జనసేన 36వ వార్డు అధ్యక్షులు విక్రమ్ రాయల్ ,సిరిగిరి జయకృష్ణ , శేషాద్రి , ప్రకాష్ , మునిరత్నం , ముని యాదవ్ , చిరంజీవి , ఆకేపాటి సుభాషిణి, కోకిల, లక్ష్మి , మధులత, శిరీష, దివ్య , రాధా పాల్గొన్నారు.

ముక్కంటి సేవలో త్రిపుర గవర్నర్

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి : శ్రీకాళహస్తీశ్వరాలయానికి సోమవారం త్రిపుర గవర్నర్ ఎన్.ఇంద్రసేనారెడ్డి కుటుంబ సమేతంగా విచ్చేశారు. వీరికి ఈవో టి.బాపిరెడ్డి స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. రాహుకేతు పూజల అనంతరం స్వామి, అమ్మవార్లను దర్శించుకున్నారు. మృత్యుంజయ స్వామి సన్నిధానం వద్ద డిప్యూటీ ఈవో ఎన్ ఆర్ కృష్ణారెడ్డి గవర్నర్ ఎన్.ఇంద్రసేనారెడ్డిని శేష వస్త్రంతో సత్కరించి ముక్కంటి తీర్థప్రసాదాలు, జ్ఞాపికలు అందజేశారు. ఏఈఓ విద్యాసాగర్ రెడ్డి, సి.ఎస్.ఓ నాగభూషణం యాదవ్ పాల్గొన్నారు.

ఉపాధి హామీ పనిదినాలు, కూలి పెంచండి

ప్రజాశక్తి - బుచ్చినాయుడు కండ్రిగ: బుచ్చినాయుడు కండ్రిగ మండలం, నేర్పాకోట పరిధిలో జరుగుతున్న ఉపాధి హామీ పథకం పనులను సిపిఐ నాయకులు ఆలంకం చిన్నిరాజ్, కె.చంద్రలు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వాలు బడ్జెట్లో అవసరమైన నిధులు కేటాయించకుండా, ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేస్తున్నారన్నారు. ఉపాధి కూలీలకు 200 రోజులు పని దినాలు, 700 రూపాయల కూలీ ఇవ్వాలని చిన్ని రాజు డిమాండ్ చేశారు. కూలీలకు గతం ఇస్తున్న సౌకర్యాలను ఒక్కొక్కటిగా నిలిపేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కూలీలను ఇతర పనులకు వినియోగిస్తుండడం దారుణమని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి కత్తి ధర్మయ్య, ఏఐటియుసి నియోజకవర్గ నాయకులు కె. చంద్ర, ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

లైట్లు వెలిగించి, శుభ్రం చేశారు

స్పందనకు వందనం

ప్రజాశక్తి - వెంకటగిరి టౌన్ : సోమవారం ప్రజాశక్తి దినపత్రికలో వచ్చిన 'వీధిలైట్లు వెలగక ఇక్కట్లు' అనే కథనానికి అధికారులు స్పందించారు. రాత్రయితే చీకట్లో విషసర్పాలకు భయపడుతున్న ప్రజలకు ఇబ్బందిని తొలగించారు. వీధి దీపాలు వెలిగించారు. అపరిశుభ్రంగా ఉన్న పరిసరాలను శుభ్రం చేయించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అద్దూరు చెంచులక్ష్మి, పంచాయతీ కార్యదర్శి ముని రూప్ కుమార్, ఎంఎన్ హెచ్ పద్మ, వైసీపీ నాయకులు సూరేపల్లి రాజేంద్ర తదితరులు పాల్గొన్నారు.

జిల్లా టెన్నికాయిట్ అధ్యక్షులుగా మయూరి శ్యామ్ యాదవ్

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : ఆంధ్ర ప్రదేశ్ టెన్నికాయిట్ రాష్ట్ర గౌరవ చైర్మన్ వై.డి.రామారావు, రాష్ట్ర అధ్యక్షుడు పి.రవీంద్ర నాథ్, రాష్ట్ర జనరల్ సెక్రటరీ కె.యన్.వి. సత్యనారాయణల ఆదేశాల మేరకు తిరుపతి జిల్లా టెన్నికాయిట్ అసోసియేషన్ నూతన కార్యవర్గ ఎన్నిక తిరుపతి పట్టణంలోని అను ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్‌లో స్టేట్ అబ్జర్వర్ యన్.టి ప్రసాద్, డీఎస్‌డిఓ షేక్ సయ్యద్ సాహెబ్, రిటర్నింగ్ ఆఫీసర్ (అడ్వకేట్) డాక్టర్. సి.చంద్రశేఖర్‌ల పర్యవేక్షణలో ఎన్నికలు నిర్వహించడం జరిగింది. తిరుపతి జిల్లా నూతన అధ్యక్షులుగా డాక్టర్ బండి శ్యామ సుందర రావు (మయూరి శ్యామ్ యాదవ్)ను ఉపాధ్యక్షులుగా పైడి కోటేశ్వరరావును, కావలి మల్లికార్జునను, సెక్రటరిగా గెరిటి చెంచయ్యను, జాయింట్ సెక్రటరిలుగా గూడూరు రమేష్, బూదూరు రాంబాబులను, ట్రెజరర్‌గా బుసగాని మహేష్‌ను, ఇసి మెంబెర్స్‌గా కటారి అరుణ్ కుమార్, చాట మునిరాజ, సి.హెచ్.విజయలక్ష్మి, సి.హెచ్. జగదీశ్వరరావు, మంజులలను ఎన్నుకోవడం జరిగింది.

జీపును ఢీ కొన్న ఆటో .. ఐదుగురికి గాయాలు

ప్రజాశక్తి - రామచంద్రపురం:శ్రీనివాస మంగాపురం, శ్రీవారిమెట్టు వద్ద జీపును ఆటో ఢీ కొన్న ప్రమాదంలో ఐదుగురికి గాయాలయ్యాయి. చంద్రగిరి పోలీసులు తెలిపిన వివరాల మేరకు, బెంగళూరు నుంచి కొంత మంది భక్తులు శ్రీవారి దర్శనం కోసం తిరుపతికి వచ్చారు. తిరుపతి నుంచి ఆటో డ్రైవర్ దర్శనానికి శ్రీవారి మెట్టు వద్ద టోకెన్లు ఇస్తున్నారని చెప్పి, తన ఆటోలో ఎక్కించుకున్నాడు. శ్రీనివాస మంగాపురం శ్రీవారి మెట్టు మార్గమధ్యంలో ముందు వెళ్తున్న వాహనాన్ని తప్పించబోయిన ఆటో జీపును ఢీకొన్నది. దీంతో ఆటోలో ప్రయాణిస్తున్న యాత్రికులకు గాయాలుయ్యాయి.చంద్రగిరి పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని, గాయపడ్డ వారిని తిరుపతి ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకుని, దర్యాప్తు చేస్తున్నారు.

1, 2 తేదీల్లో వాచీల ఈ-వేలం

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో: తిరుమల శ్రీవారి ఆలయంతో పాటు ఇతర అనుబంధ ఆలయాలలో హుండీ ద్వారా భక్తులు కానుకగా సమర్పించిన వాచీలను మే 1, 2 తేదీలలో రాష్ట్ర ప్రభుత్వ కొనుగోలు పోర్టల్ ద్వారా ఈ- వేలం వేయనున్నారు. ఇందులో టైటాన్, సిటిజన్ వంటి కంపెనీల స్మార్ట్ వాచీలున్నాయి. కొత్తవి /ఉపయోగించిన /పాక్షికంగా దెబ్బతిన్న వాచీలు మొత్తం 62 లాట్లు ఈ-వేలంలో ఉంచారు. ఇతర వివరాలకు తిరుపతిలోని టిటిడి మార్కెటింగ్ కార్యాలయం 0877-2264429 నంబరులో సంప్రదించాలని టీటీడీ అధికారులు తెలిపారు.

వ్యర్థాలతో.. పొంచి ఉన్న అనర్థం

రసాయన వ్యర్థాలు, పగిలిన సీసా ముక్కల మయమైన తెలుగు గంగ కాలువ గట్టు

- రాత్రిళ్లు కాలువ కట్టపై వేస్ట్ పోస్తున్న వైనం
- కనుచూపు మేరలో తెలుగు గంగ కార్యాలయం
- అధికారుల్లో స్పందన కరువు
- కట్టపై నిఘా పెంచాలని కోరుతున్న స్థానికులు

ప్రజాశక్తి - బుచ్చినాయుడు కండ్రిగ : తమిళ ప్రజల దాహార్తిని తీర్చే కృష్ణా జలాలు తమిళనాడుకు ఉరకలు తీస్తుండగా, ఆ తాగునీటి జలాలలో ప్రాణాంతక రసాయన వ్యర్థాలు.. పగిలిన సీసా ముక్కలు నిండిపోయి మరింత ప్రమాదానికి దారి తీస్తున్నాయి. జన సంచారం లేని ప్రాంతం, తెలుగుగంగ కట్టపై వ్యర్థాలను గుర్తు తెలియని వ్యక్తులు రాత్రికి రాత్రి పడేస్తున్నారు. శ్రీకాళహస్తి, బుచ్చినాయుడు కండ్రిగ, వరదయ్యపాలెం, సత్యవేడు ప్రాంత ప్రజలు వ్యర్థాలను తెలుగంగ కాలంలోనే వేస్తుంటారు. తమిళనాడు సరిహద్దు, జీరో పాయింట్ సమీపంలో ఆంధ్ర భూభాగంలో వ్యర్థాలు కుప్పలు తెప్పలుగా పడి ఉన్నాయి. తమిళనాడుకు చెందిన మద్యం సీసాలు ప్యాకింగ్ చేసే అట్టలు, ప్లాస్టిక్ వ్యర్థాలతో పాటుచ, కొన్ని రసాయన వ్యర్థాలు మినీ లారీలలో తీసుకొని వచ్చి ఇక్కడ పడేసి వెళుతున్నట్లు తెలుస్తోంది. ఆదే ప్రాంతంలో తెలుగుగంగ అధికారిక కార్యాలయం కూడా ఉంది, ఆ కార్యాలయానికి కూతవేటు దూరంలో ఈ వ్యర్థాలు పడి ఉండడం గమనార్హం. వెంటనే అధికారులు స్పందించి ఆ వ్యర్థాలను అక్కడి నుంచి తొలగించాలని, కృష్ణాజలాలు వదిలినప్పుడు తెలుగుగంగ కాలువ కట్టపై నిఘా పెంచాలని స్థానికులు కోరుతున్నారు. తెలుగు గంగ సిబ్బంది వారి కార్యాలయాలకు పరిమితమయ్యారే తప్ప ఏనాడు తెలుగు గంగ కాలువను పర్యవేక్షించరని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. తెలుగు గంగ కాలువ కట్టపై ఆయా ప్రాంత ప్రజలు ప్రయాణించడానికి, రైతులు తమ వ్యవసాయ అవసరాలకు రహదారిని ఉపయోగించుకోవాలే తప్ప ఇతర వాహనాలు కట్టపై ప్రయాణించకుండా కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. భారీ వాహనాల రద్దీ పెరిగితే కట్ట మనుగడ ప్రశ్నార్థకమయ్యే ప్రమాదం ఉంది.

విత్తనాలు పంపిణీ

ప్రజాశక్తి - యర్రావారిపాలెం: మండలంలోని రైతు సేవా కేంద్రంలో మండల వ్యవసాయ అధికారి ఖాదర్ భాష ఆధ్వర్యంలో ప్రకృతి వ్యవసాయంపై సోమవారం సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ రైతులు ప్రకృతి వ్యవసాయంపై మొగ్గు చూపి అధిక దిగుబడులు సాధించాలన్నారు. అందుకుగాను మండలానికి యూనిట్‌కి 10 కేజీల చొప్పున 30 రకాల విత్తనాలతో 200 యూనిట్లు పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. రైతు సేవా కేంద్రంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బందిని సంప్రదించాల్సిందిగా రైతులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రకృతి సేద్యం సిబ్బంది సరస్వతి, యూనిట్ ఇన్చార్జిలు గౌతమి, రవి, రంగనాయకులు, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

సమ్మర్ క్యాంపెయిన్

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ :పిరమిడ్ స్పిరిట్యుయల్ సొసైటీ ఆధ్వర్యంలో ధ్యాన విద్యార్థి ప్రాజెక్ట్ వారిచే మే 1నుండి 11 తేది వరకు త్రినేత్ర పిరమిడ్ ఆవరణలో ఉచిత సమ్మర్ క్యాంపు ధ్యానం, యోగ, భగవద్గీత, సంగీతము, పెయింటింగ్, క్విజ్, పాటలు ప్రత్యక్ష అనుభవజ్ఞానాని పెంపొందించుట వంటి అంశాలపై శిక్షణ ఇవ్వబడుతుందని ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ నాగరాజు సోమవారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. శిక్షణ అనంతరం సర్టిఫికెట్, ధ్యానం విద్యార్థి బుక్, పిరమిడ్ ఉచితముగా ఇవ్వబడుతుందని తెలిపారు. 10 నుండి 17 సంవత్సరాలలోపు వారు ఆసక్తి ఉన్నవారు నెంబరు: 9885465689 కు ఫోన్ చేసి రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. సమ్మర్ క్యాంపు సంబంధించిన గోడపత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో యోగ మాస్టర్ సుబ్రహ్మణ్యం, పురుషోత్తం శెట్టి, పాల్గొన్నారు.

డాక్టర్ పీర్ కుమార్‌కు విశిష్ట పురస్కారం

ప్రజాశక్తి - గూడూరు టౌన్ :గూడూరు, ఎస్.కే.ఆర్ గవర్నమెంట్ డిగ్రీ కళాశాలలో అర్థశాస్త్ర అధ్యాపకుడిగా పనిచేస్తున్న డాక్టర్ బద్రి పీరకుమార్‌ను రాష్ట్ర ప్రభుత్వం కందుకూరి రంగస్థల ప్రతిష్టాత్మక విశిష్ట పురస్కారం 2025 తో సత్కరించినందుకు, కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే.శివప్రసాద్ మాట్లాడుతూ పీర్ కుమార్ కళాశాలలో అధ్యాపకుడుగానే కాకుండా, నటుడిగా ప్రతిభ చూపుతూ, రచయితగా కూడా రాణించడం, ఇటీవల మెగాహెల్పింగ్ ఫౌండేషన్ హైదరాబాద్ వారు బహుముఖ ప్రజ్ఞాశాలిగా గుర్తించి నంది అవార్డుతో గౌరవించడం అభినందించదగిన విషయం అన్నారు. ఇప్పుడు కందుకూరి విశిష్ట అవార్డుకు కూడా ఎంపికయ్యారని అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ వై.శ్రీనివాసులు, ఫిజికల్ డైరెక్టర్ నారాయణ రాజు, కోటేశ్వరరావు, విజయ మహేష్, మైమూన్, ఝాన్సీ వాణి, గోవిందు సురేంద్ర, శైలజ, కిరణ్మయి, కృపా కరుణ వాణి, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

అంగన్వాడి హెల్పర్లకు నియామక పత్రాలు

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : పుత్తూరు ఐసిడిఎస్ డివిజన్ పరిధిలోని అంగన్వాడి కేంద్రాలలో అంగన్వాడీ హెల్పర్ పోస్టులకు ఇటీవల ఇంటర్వ్యూలు జరిగాయి. ఇందులో అర్హత పొందిన వారికి నగరి నియోజకవర్గ ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ చేతులు మీదుగా నియామక పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారి ప్రమీల, పద్మశాలి కార్పొరేషన్ డైరెక్టర్ గంజి మాధవయ్య, తడుకు సర్పంచ్ వెంకటేష్ బొబ్బిలి యాదవ్, టిడిపి నాయకులు కరుణ యాదవ్, వడమాలపేట ధనంజయ నాయుడు పాల్గొన్నారు.

జిల్లా ఎస్పీ ఆకస్మిక తనిఖీలు

ప్రజాశక్తి - తిరుపతి సిటీ : జిల్లా పోలీసు కార్యాలయంలోని వివిధ సెక్షన్లను ఎస్పి హర్షవర్ధన్ రాజు సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. సిబ్బంది ఎవరెవరు ఏం విధులు చేస్తున్నారని వివరాలు అడిగి తెలుసుకున్నారు. సిబ్బంది ప్రతి ఒక్కరు టైంకి వస్తున్నారా లేదా అనే విషయాన్ని సూపరింటెండెంట్ ని అడిగి తెలుసుకున్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొవాలని సిబ్బందికి సూచించారు. ప్రతి నెల మూడవ శనివారం పరిసరాల పరిశుభ్రత రోజుగా జరుపుకుంటున్నామని.. ఆ రోజు ఎందుకు మీ పరిసరాలు పరిశుభ్రంగా చేసుకోవడం లేదని ప్రశ్నించారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకున్న కొన్ని శాఖల సిబ్బందిని అభినందించారు.

ఎస్పి కార్యాలయంలో చలివేంద్రం ప్రారంభం

వేసవి కాలం వేడి ఎక్కువగా ఉండటంతో జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఎస్పీ వి. హర్షవర్ధన్ రాజు సోమవారం ప్రారంభించారు. చలివేంద్రం ప్రారంభించిన తరువాత దాహాన్ని తీర్చుకునేందుకు వచ్చిన మహిళలకు స్వయంగా ఎస్పీ మంచినీరు అందించారు. చలివేంద్రాలు ఏర్పాటు చేసేందుకు దాతలు, స్వచ్ఛంధ సంస్థలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు.చలివేంద్రంలో ఒక మనిషిని ఉంచి దాహం తీర్చుకునేందుకు వచ్చిన వారికి సక్రమంగా మంచినీరు అందించాలన్నారు. ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీసు స్టేషన్స్ వద్ద చలివేంద్రాలు ఏర్పాటు చేయడంతో పాటు జంతువులకు, పక్షులకు కూడా మంచినీటిని ఏర్పాటు చేయాలని ఆదేశించినట్లు ఎస్పి తెలిపారు.

6 నుంచి తిరుపతి గంగమ్మ జాతర

ప్రజాశక్తి - తిరుపతి డెస్క్: తిరుపతి గ్రామదేవత తాతయ్య గుంట గంగమ్మ జాతర మే 6 నుంచి ప్రారంభం కానుంది. 6న చాటింపు వేస్తామని నిర్వాహకులు వెల్లడించారు. 7న బైరాగి వేషం, 8న బండ వేషం, 9న తోటి వేషం, 10న దొర వేషం, 11న మాతంగి వేషం, 12న సున్నపు కుండలు, 13న అమ్మవారి జాతర జరుగుతుంది. 14న ఉదయం చంప నరకడంతో అమ్మవారి జాతర ముగుస్తుంది.

ప్రమాదకరంగా గ్యాస్ పైప్ లైన్ గొయ్యిలు

ప్రజాశక్తి - నాయుడుపేట:నాయుడుపేటలో గ్యాస్ పైప్ లైన్‌కోసం తవ్వుతున్న గొయ్యిలు ప్రజల ప్రాణాలకు ప్రమాదకరంగా మారాయి. ఇంట్లోకే గ్యాస్ అనే నినాదంతో మొదలుపెట్టిన గ్యాస్ పైప్ లైన్ మొదటి రోజు నుంచే ప్రజలకు అనేక విధాలుగా ప్రమాదాల బారిన పడవేస్తూ వాహనదారులకు పెను ప్రమాదాలు సృష్టిస్తోంది. ఈ పైపులైన్ కోసం హైవేలలో కూడా రద్దీగా ఉన్న చోట రోడ్డు మధ్యలో గుంతలు లోడి వాహనదారుల ప్రాణాలతో ఆడుకుంటున్నారు. ప్రజల ప్రాణాలు పోయే పరిస్థితులు సృష్టిస్తున్న వీటిని అడ్డుకునే నాధుడే లేడు. నాయుడుపేట బస్టాండ్ నుంచి శ్రీ కాళహస్తికి వెళ్లే బైపాస్ రోడ్‌లో శనివారం సాయంత్రం పైపులైన్ కోసం తీసిన గుంటల్లోని మట్టి రోడ్డు మీద వేయడంతో ఆదివారం ఒక్క రోజే నాలుగు యాక్సిడెంట్లు జరిగాయి. వాహనదారుల అదృష్టం బాగుండి వారందరూ ప్రాణాలతో బయటపడ్డారు. 9 గంటల 40 నిమిషాలు సమయంలో ఒక ద్విచక్ర వాహనదారుడికి ప్రమాదం జరిగి ప్రాణాలు పోయే పరిస్థితి ఏర్పడింది. ఆ సమయంలో 108కి ఫోన్ చేయగా వారు కొంచెం ఆలస్యం చేయడంతో అటుగా వెళుతున్న ఆటోలో ప్రమాదానికి గురైన వ్యక్తిని పట్టణంలోని ఒక ప్రైవేట్ హాస్పిటల్‌కు తరలించారు. ఏమాత్రం భద్రతా నియమాలు పాటించకుండా గత రెండు మూడు సంవత్సరాలుగా ఇష్టానుసారంగా ఎక్కడపడితే అక్కడ గుంటలు లోడేస్తున్నారు. ఇప్పటికీ కొన్ని చోట్ల పూర్తి స్థాయిలో వాటిని పూడ్చకుండా అనేక ప్రమాదాలకు కారణమవుతూ ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారు. ఇలాంటి ప్రాజెక్టులు ఎవరికోసం తీసుకొస్తున్నట్లో అర్థం కావడంలేదని ప్రజలు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటివి నిజంగా ప్రజల కోసమే అయితే అధికారులకు నాయకులకు ప్రజాభిప్రాయాలు తీసుకోవాల్సిన అవసరం లేదారా? దీనిపై ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టారా? ఇది నిజంగా ప్రజలకు అవసరమైనదేనా? అనే ప్రశ్నలకు సమాధానాలు లేవు. ఇప్పటికైనా వీరి విషయంలో పై స్థాయి అధికారులు దృష్టి సారించి వీళ్ల పట్టణంలో పైపులైన్ల కోసం తీసిన గుంటలను పూర్తిగా పూడ్చే విధంగా చర్యలు చేపట్టి వాహనదారులు ప్రమాదాల బారిన పడకుండా కాపాడాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

గోవుల పరిరక్షణ బాధ్యత టిటిడికి లేదా?: మధుసూదన్ రెడ్డి

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం) హిందువులకు ఆరాధ్య దైవమైన గోవులను పరిరక్షించే బాధ్యత తిరుమల తిరుపతి దేవస్థానంకు లేదా అని శ్రీకాళహస్తి పట్టణానికి చెందిన చిందేపల్లి మధుసూదన్ రెడ్డి ప్రశ్నించారు. సోమవారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గత కొన్ని రోజులుగా టీటీడీకి సంబంధించిన గోశాలలో గోవుల మతి పట్ల రాజకీయ వివాదాలు జరుగుతున్నాయని, సాక్షాత్తు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎక్కడా ఆవులు చనిపోలేదని ప్రకటించడం, టిటిడి అధికారులు మాత్రం 46 గోవుల చనిపోయాయని ప్రకటించడం దీనికి సంకేతం అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డిని క్రిస్టియన్ గా చూపాలనే ఉద్దేశంతో పవిత్రమైన టిటిడిని వాడుకుంటూ లడ్డులో ఆవు కొవ్వు కలిసిందని హిందువుల మనోభావాలు దెబ్బతినేలా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రకటించడం దారుణం అన్నారు. గోమాత మరణాలపై కూటమి ప్రభుత్వ ఎమ్మెల్యేలు వైసీపీకి సంబంధించిన వారికి సవాళ్ల విసరడం ఏంటి అని ప్రశ్నించారు. టీటీడీ చైర్మన్ బిఆర్ నాయుడు పొంతన లేకుండా సమాధానాలు చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. పుత్తూరు మున్సిపల్ చైర్మన్ ఆనంగి హరి, వైసిపి సీనియర్ నాయకులు మోహన్ రెడ్డి పాల్గొన్నారు.

'దురుద్దేశంతోనే మా ఆస్తిని అమ్మించారు'

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): తమ కుమారుడు గంగాధర్ కు మాయమాటలు చెప్పి దురుద్దేశంతోనే మంగళం కష్ణవేణి యాదవ్ కాలనీలో ఉన్న తమ రెండిళ్లను హేమలత అనే మహిళ అమ్మించిందని గంగాధర్ తండ్రి వెంకటరమణ ఆరోపించారు. సోమవారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మోసగించి ఆస్తులను రాసుకోవడమే కాకుండా తమకు జరిగిన నష్టాన్ని పూరించేందుకు పోలీసులను ఆశ్రయించగా విచారణలో పోలీసులు తనను ఇష్టానుసారంగా కొట్టారని మీడియా ముందు చెప్పడం దారుణమన్నారు. రెండిళ్లకు సంబంధించి ఒక ఇల్లు తన కుమారుడిపై ఉందని, మరొకటి తన భార్యపై ఉందని ఫోర్జరీ సంతకాలు చేసి డబ్బులు ఇవ్వకుండానే ఇచ్చినట్లుగా నమ్మిస్తున్నారని, వాస్తవాలు అందరికీ తెలియాలన్నారు. ఈ విలేకరుల సమావేశంలో వార్డు మెంబర్ నాగ పాల్గొన్నారు.

మద్యానికి బానిసై.. వ్యక్తి ఆత్మహత్య

మృతి చెందిన సురేష్

ప్రజాశక్తి - సత్యవేడు:దాసుకుప్పానికి చెందిన సురేష్ 30 గడ్డిమందు తాగి ఆత్మహత్య చేసుకున్న ఘటన సోమవారం వెలుగు చూసింది. సత్యవేడు పోలీసుల కథనం మేరకు దాసుకుప్పం గ్రామ కాలనీకి చెందిన సెల్వం కుమారుడు ఎస్.సురేష్ స్థానిక కురగాయల సంతలలో వ్యాపారం చేస్తూ నిత్యం మద్యం తాగడానికి అలవాటు పడి ఇంటిలో డబ్బుకొరకు గొడవపడేవాడు. ఇటీవల వివాహమైనప్పటికీ తాగుడు మానక పోగా, ఆదివారం ఇంటిలో తాగడానికి డబ్బులు ఇవ్వలేదని గడ్డి మందుతాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కుటుంబ సభ్యులు వెంటనే చెన్నై ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినప్పటికీ, వైద్యం ఫలించక మృతిచెందాడు. సత్యవేడు పోలీసులు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

In the Court of Principal Junior Civil Judge: Srikalahasti
I.A.No.996/2022, O.S.No.373/2022
G.Sakunthala ..Petitioner
V/s
N.Varalakshmi and 2 others ...Respondents
Notice to Respondent No. 1 and 2
R1) N.Varalakshmi
W/o Late T.Mallikarjuna Rao
R2) T.Sneha D/o Late T.Mallikarjuna Rao
Both are residing at D.No.18-1-90/9/44, Yasoda Nagar, AST Colony, Tirupati.
వాది పై కనిన దావాలో పిటిషన్‌ను మధ్యంతర ఉత్తర్వులు కొరకు మీ మీద దాఖలు పరచియున్నారు. ఆ పిటిషన్‌ను తేది. 25.04.2025న వాయిదా వేసియున్నారు. కావున మీరు తేది. 25.04.2025న ఉదయం 10.30 లకు పై కనిన కోర్టు నందు హాజరై,మీకైమన ఆక్షేపణలు ఉన్న యెడల మీరు గాని, మీ తరపున వకీలు ద్వారా గాని తెలుపుకోవచ్చును. అట్లులేని యెడల పరోక్షముగా తీర్మానించబడును.
I.SURENDRA
P.VENUGOPAL REDDY
Advocates,Tirupati

క్రైం న్యూస్

ఆగి ఉన్న లారీని ఢీకొన్న మరో లారీ

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : గూడూరు మండల పరిధి, జాతీయ రహదారిపై, పోటుపాలెం జంక్షన్ వద్ద ఆగి ఉన్న లారీని మరో లారీ వెనుక వైపు నుండి ఢీ కొనడంతో ఇద్దరికి గాయాలైన సంఘటన చోటుచేసుకుంది. గూడూరు రూరల్ ఎస్ఐ మనోజ్ కుమార్ కథనం మేరకు తెలంగాణ నుండి చెన్నైకి వెళ్తున్న మిర్చి లారీ జాతీయ రహదారిపై ఆగి ఉన్నదని, అదే మార్గంలో వెనక వైపు నుండి పశ్చిమ గోదావరి జిల్లా పెద్దాపురం నుండి కేరళకు వెళ్తున్న ధాన్యం లారీ ఢీ కొట్టిందన్నారు. దీనితో ధాన్యం లారీలోని డ్రైవర్ ప్రకాష్, క్లీనర్ శ్యామ్‌లకు గాయలైనాయన్నారు. మిర్చి బస్తాలు, లారీ రోడ్డుపై బోల్తా పడిందన్నారు. దీంతో ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడిందన్నారు. లారీని, మిర్చి బస్తాలను రోడ్డు పక్కకు తరలించి, ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా చేశామన్నారు. గాయాలపాలైనవారిని గూడూరు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించామన్నారు. అటుపై మెరుగైన వైద్యకోసం నెల్లూరుకు పంపించడం జరిగిందన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

గుర్తు తెలియని వాహనం ఢీకొని ఏడు గేదెలు మృతి

ప్రజాశక్తి - తిరుపతి డెస్క్: పెళ్లకూరు మండలం, చవట కండ్రిగ సమీపంలో జాతీయ రహదారిపై ఆదివారం రాత్రి గుర్తు తెలియని వాహనం ఢీకొని ఏడు గేదెలు మృతి చెందాయి, రాత్రిపూట ఇవి రోడ్డుపై సంచరించుటతోఈ ఘటన జరిగిందని, ఇవి మావి అంటూ బాధ్యులెవరు రాకపోవడంతో నేషనల్ హైవే వారు పట్టించుకోకపోవడంతో సుమారు 6 లక్షల పైన విలువ చేసే ఈ గేదెలు మృతి చెంది ఒకరోజు గడుస్తున్నప్పటికీ వాటిని తొలగించే వారు లేరు. గేదెల యజమానుల నిర్లక్ష్యం వల్ల మూగ జీవాలు ప్రాణాలు కోల్పోయాయి.

ఇంటర్ టాపర్‌కు 'తలపా' సత్కారం

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి : జూనియర్ ఇంటర్ ఫలితాల్లో 467 మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో రెండో ర్యాంకు సాధించిన ఊరందూరు విద్యార్థిని భావనను శ్రీకాళహస్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త తలపా దామోదరం రెడ్డి సోమవారం ఘనంగా సత్కరించారు. పేదంటి విద్యార్థి ఇంతటి ఘనత సాధించడం అభినందనీయమని కొనియాడారు. ఆమె చదువుల్లో మరింత ఉన్నత స్థితికి చేరుకోవాలని ఆకాంక్షించారు. సురేంద్ర రెడ్డి పాల్గొన్నారు.

IN THE COURT OF THE IIND ADDITIONAL JUNIOR CIVIL JUDGE; TIRUPATI
O.S.No. 241/2024
State Bank of India, RASMECCC & SARC rep., by its Manager, ...Plaintiff
Vs
M/s. Bhargavi Tiles, rep. by its Proprietor M.Kodandarama Reddy s/o M.Subramanyam Reddy and another ...Defendants
SUMMONS TO DEFENDANT NO'S 1 AND 2
1. M/s. Bhargavi Tiles, rep. by its Proprietor M.Kodandarama Reddy s/o M.Subramanyam Reddy, Block No. 32/S-20, Renigunta Bye pass road, Indiramma colony, Daminedu, Tiruchanoor.
2. M.Kodandarama Reddy s/o M.Subramanyam Reddy, D.No.22-11-48/A1, VSM Building, Poolavanigunta, Renigunta Road, Tirupati.
Please take summons that the above suit filed by the plaintiff for recovery of amount against defendants No.1 and 2 and the matter is posted to 24.4.2025 for defendants No.1 and 2 appearance elther In person or through your counsel at about 10.30 a.m. in the above court. In the event of your absence, the matter will be decided exparte.
Date of hearing 24.4.2025
K.RAMESH BABU
ADVOCATE, TIRUPATI

In the Court of Principal Junior Civil Judge: Srikalahasti
O.S.No.373/2022
G.Sakunthala ...Plaintiff
V/s
N.Varalakshmi and 2 others ...Defendants
Suit Summons to Defendants Nos 1 and 2
D1) N.Varalakshmi
W/o Late T.Mallikarjuna Rao
D2) T.Sneha D/o Late T.Mallikarjuna Rao
Both are residing at D.No.18-1-90/9/44, Yasoda Nagar, AST Colony, Tirupati.
పై కనిన దావాను వాది మీ పైన దాఖలు పరచియున్నారు. పై దావాను తేది. 25.04.2025న వాయిదా వేసియున్నారు. కనుక మీరు తేది. 25.04.2025న ఉదయం 10.30 లకు పై కనిన కోర్టు నందు హాజరై, మీకైమన ఆక్షేపణలు ఉన్న యెడల మీరు గాని, మీ తరపున వకీలు ద్వారా గాని తెలుపుకోవచ్చును. అట్లులేని యెడల పరోక్షముగా తీర్మానించబడును.
I.SURENDRA
P.VENUGOPAL REDDY
Advocates,Tirupati

స్వర్ణముఖి నదిని కాపాడండి : సిపిఎం

ఇసుక తోడేస్తున్న ట్రాక్టర్లు.. నదిని కాపాడాలని తహశీల్దారు రాజేంద్రకు వినతి పత్రం ఇస్తున్న సిపిఎం నాయకులు శివకవి ముకుంద

ప్రజాశక్తి - నాయుడుపేట: విచ్చలవిడిగా ఇసుక దోపిడీకి ఇసగురవుతున్న నాయుడుపేట స్వర్ణముఖి నదిని కాపాడాలని సిపిఎం నాయకులు శివకవి ముకుంద నాయుడుపేట తాహసిల్దార్ రాజేంద్రకు వినతిపత్రం ఇచ్చారు. నాయుడుపేట స్వర్ణముఖి నదిలో కొన్నాళ్లుగా కొందరు ఇసుకాసురులు విచ్చలవిడిగా ఇసుక దోచేస్తున్నారని, స్వర్ణముఖి నదిని కాపాడాలని సిపిఎం నాయకులు శివకవి ముకుందా సోమవారం గ్రీవెన్స్ డే సందర్భంగా ఎమ్మార్వో కార్యాలయంలో నాయుడుపేట తహసిల్దార్‌కు వినతిపత్రం ఇచ్చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత కొంతకాలంగా నాయుడుపేటలో కొంతమంది అక్రమ దారులు ఇసుకను విచ్చలవిడిగా దోచుకుంటూ ఈ దోపిడితో లక్షలు ఆర్జిస్తున్నారని వాళ్ల స్వలాభం కోసం ఇలా ఇసుకను ఇష్టానుసారంగా ఎత్తేసి రేపటి తరాలకు నీటి నిలువలు లేకుండా చేస్తున్నారన్నారు. ఇంత జరుగుతున్న నాయుడుపేటలో ఏ అధికారి కూడా దీనిపై స్పందించకపోవడం, ఏ ఒక్క నాయకుడు కూడా ఈ విషయంపై పెదవి విప్పకపోవడం ఆశ్చర్యాన్ని కలిగిస్తుందని అన్నారు. ఇలా ఈ ఇసుక బకాసురులు ఇసుకను దోచుకోవడమే కాకుండా స్వర్ణముఖి నది ఒడ్డున ఉన్న ఇసుకను మొత్తం ఎత్తేసి అది చాలక నది మధ్యలోకి వెళ్లి మరీ దోపిడీకి పాల్పడుతున్నారని అందుకోసం లక్షల మంది ప్రజలకు జీవనాధారం అయిన స్వర్ణముఖి నదిలో ఎలాంటి అనుమతులు లేకుండా బహిరంగంగా చెత్తాచెదారాలతో కూడిన మట్టిని తీసుకొచ్చి పోసి రోడ్డు వేసుకుంటున్నారని ఇన్ని జరుగుతుంటే అధికారులు వీరిపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదో అర్థం కావడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి వారిపై ప్రభుత్వం పటిష్టమైన చర్యలు తీసుకోవాలని, స్వర్ణముఖి నదిలో ఇసుకను తీసుకోవడానికి ఒక నిర్దిష్టమైన సమయం సూచించి ప్రతి ఒక్కరు దాన్ని అనుసరించే విధంగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. అధికారులు ఈ విషయంలో అలసత్వం చూపిస్తే జిల్లా కలెక్టర్ దాకా వెళదామని తెలియజేశారు. ఆయనతోపాటు సిపిఎం నాయకులు శంకరయ్య తదితరులు ఉన్నారు.

మజ్జిగ చలివేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని పుత్తూరు ఎల్ఐసి కార్యాలయ ఆవరణంలో ఎల్ఐసి ఉద్యోగులు మజ్జిగ చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. సోమవారం ఎల్ఐసి బ్రాంచ్ మేనేజర్ హేమాద్రి, యూనియన్ కార్యదర్శి లక్ష్మణ్ కుమార్‌ల ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎల్ఐసి ఉద్యోగులు పాలసీదారులు పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

In the Court of the IV Addl. District Judge : Nellore
A.S.No. 84 / 2022
Tekuru Damodar Rao - Appellant
Vs
1. Tekuru Radha Krishna and 5 others - Respondents
Notice
To,
R3. Duggiraju Suseelamma, W/o Late Madhusudhan Rao, Retired Employee, Resident of R.S. Mada Municipal High School, Chinna Bazaar Street, Near West Police Station, Tirupathi City-517501.
పై నెంబరున అప్పిలెంట్ నెల్లూరు ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి కోర్టు వారు ఒ.ఎస్.నెం. 11/2013 అను దావాలో తే13-06-2022దిన ఇచ్చిన తీర్పుమీద పై తెలిపిన కోర్టులో అప్పిలు దాఖలు చేసియున్నారు. సదరు అప్పిలులో మీకు నోటీసు నిమిత్తం తే08-05-2025దికి వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజు ఉదయం 10.30 గంటలకు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.
Sk. Yussaf, B.Com., B.L.,
Nandivelugu Mahadeva Sastri, B.Com., B.L.,
Shameer Shaik, M.B.A., LL.B.,
అప్పిలెంట్ తరపు న్యాయవాదులు, కోవూరు.

ప్రజాశక్తి 7
మంగళవారం 22 ఏప్రిల్ 2025

కృత్రిమ మేధ వినియోగంలో ప్రజా సంబంధాల పాత్ర కీలకం

ప్రజాశక్తి - క్యాంపస్ : బాధ్యతాయుతంగా వినియోగించడంలో ప్రజా సంబంధాలు ఒక శక్తివంతమైన సాధనంగా పనిచేస్తాయని ఎస్వీయు కాలేజ్ ఆఫ్ కామర్స్, మేనేజ్‌మెంట్ అండ్ కంప్యూటర్స్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ పివి.నరసయ్య అన్నారు. పబ్లిక్ రిలేషన్స్ సొసైటీ ఆఫ్ ఇండియా తిరుపతి చాప్టర్ ఆధ్వర్యంలో సోమవారం తిరుపతిలోని శ్రీ వేంకటేశ్వర యూనివర్సిటీ కామర్స్, మేనేజ్‌మెంట్ అండ్ కంప్యూటర్స్ కళాశాలలో జాతీయ ప్రజాసంబంధాల దినోత్సవం-2025 ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రొఫెసర్ నరసయ్య మాట్లాడుతూ కృత్రిమ మేధ కేవలం కంప్యూటర్ సబ్జెక్టు కాదని, ఇది అన్ని సబ్జెక్టులను ప్రభావితం చేయగలుగుతుందని చెప్పారు. ఏఐని నైతికంగా, పారదర్శకంగా వినియోగిస్తే మంచి ఫలితాలను రాబట్టుకోవచ్చున్నారు. ఏఐని భవిష్యత్తులో సమాజానికి ఉపయోగపడేలా తీర్చిదిద్దాలంటే ప్రజాసంబంధాల నిపుణులు, సాంకేతిక నిపుణులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రజలకు ఏఐ సాంకేతికత గురించి సరైన అవగాహన కల్పించడం ప్రజాసంబంధాల ప్రధాన లక్ష్యమన్నారు. శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం కంప్యూటర్ సైన్స్ విభాగం ప్రొఫెసర్ పి.వెంకటకృష్ణ, తిరుపతి ఐఐటి అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ యేటూరు కాళిదాస్ మాట్లాడుతూ ఏఐ సాంకేతికత ఎలా పనిచేస్తుంది, దాని ప్రయోజనాలు, పరిమితులు, తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి స్పష్టమైన సమాచారాన్ని అందించడం ద్వారా పిఆర్ నిపుణులు సమాజంలో విశ్వాసాన్ని పెంపొందించగలరని తెలిపారు. సామాజిక మాధ్యమాలు, వార్తా వ్యాసాలు, సమావేశాలు మరియు అవగాహన కార్యక్రమాల ద్వారా ఏఐ సానుకూల ఉపయోగాలను ప్రజలకు తెలియజేయాలని సూచించారు. ఏఐ సాంకేతికత దుర్వినియోగం వల్ల సంక్షోభం తలెత్తినప్పుడు, పిఆర్ నిపుణులు సమర్థవంతమైన సంక్షోభ నిర్వహణ వ్యూహాలను అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పిఆర్ఎస్ఐ తిరుపతి చాప్టర్ ఛైర్మన్ డా.జిఎస్.ప్రసాద్, సెక్రటరీ డి.చంద్రమోహన్, కళాశాల కంప్యూటర్ సైన్స్ హెచ్ఓడి ప్రొఫెసర్ జి.అంజన్‌బాబు, మేనేజ్‌మెంట్ స్టడీస్ హెచ్ఓడి ప్రొఫెసర్ పి.రఘునాథరెడ్డి, కామర్స్ హెచ్ఓడి ప్రొఫెసర్ కె.జయచంద్రారెడ్డి, ఎన్ఎస్ఎస్ కో-ఆర్డినేటర్ డా.జివి.రమేష్‌బాబు, పిఆర్ఎస్ఐ ట్రెజరర్ కె.మధుసూదన్, జాతీయ కౌన్సిల్ సభ్యులు కె.శ్రీనివాసరావు, మాజీ ఛైర్‌పర్సన్లు డా.సి.స్వరాజ్యలక్ష్మి, డా.త్రిపురసుందరి, రమ్య, కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

అరుదైన మూలకాలు అభివృద్ధికి దోహద పడాలి

ప్రజాశక్తి - క్యాంపస్ : సహజ వనరు అయినా భూమి లోపల లభ్యమయ్యే అరుదైన మూలకాలు మానవ అభివృద్ధికి దోహదం చేయాలని పలువురు వక్తలు పేర్కొన్నారు. ఎస్వీయూ ఫిజిక్స్ విభాగం, మహిళా వర్సిటీ బయోటెక్నాలజీ విభాగం సంయుక్తంగా మహిళా యూనివర్సిటీలోని ఇందిరా ప్రియదర్శిని ఆడిటోరియంలో సోమవారం నిర్వహించారు. మహిళా వర్సిటీ వీసి ప్రొఫెసర్ వి ఉమ మాట్లాడుతూ భూమి లోపలి అరుదైన మూలకాలను వెలికి తీసే క్రమంలో వాతావరణ కాలుష్యం ఏర్పడకుండా చూడాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎస్వీయు రిజిస్ట్రార్ ప్రొఫెసర్ భూపతి నాయుడు, పద్మావతి వర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎన్. రజని, రేర్ ఎర్త్ టెక్నాలజీ ఆఫ్ ఇండియా కార్యదర్శి డాక్టర్ ఎం ఎల్ పి రెడ్డి, ఉపాధ్యక్షులు ప్రొఫెసర్ సీకే జయశంకర్, అంతర్జాతీయ సదస్సు కన్వీనర్ ప్రొఫెసర్ బి దేవప్రసాదరాజు, సదస్సు కార్యనిర్వాహక కార్యదర్శి ప్రొఫెసర్ ఎన్ . జాన్ సుష్మా, పలువురు అధ్యాపకులు, పరిశోధకులు, వివిధ ప్రాంతాల ప్రతినిధులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రణాళికాబద్ధంగా చదవండి

ప్రజాశక్తి - క్యాంపస్ : విద్యార్థులు చదువుకునే వయస్సులో ప్రణాళికబద్ధంగా చదివి ఉన్నత లక్ష్యాలను, శిఖరాలను అధిరోహించాలని టిటిడి పాలకమండలి సభ్యులు జి.భానుప్రకాష్ రెడ్డి పేర్కొన్నారు. శ్రీ గోవిందరాజస్వామి ఆర్ట్స్ కళాశాల 56వ వార్షికోత్సవ వేడుకలలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

నేడు వ్యవసాయ కళాశాలలో జాతీయ సదస్సు

ప్రజాశక్తి - క్యాంపస్ : శ్రీ వేంకటేశ్వర వ్యవసాయ కళాశాలలో పోస్ట్ గ్రాడ్యుయేట్ వ్యవసాయ విద్యార్థుల జాతీయ సదస్సు ఏప్రిల్ 22, 23 తేదీలలో కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ ఎంవి రమణ ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయ పోస్ట్ గ్రాడ్యుయేట్ డీన్ డాక్టర్ ఏవి రమణ తెలిపారు. ఈ సదస్సు "అగ్రి టెక్ నెక్సస్ బ్రిడ్జింగ్ సైన్స్ సస్టైనబులిటీ మరియు ఫుడ్ సెక్యూరిటీ " అంశంపై ఈ సదస్సు పోస్ట్ గ్రాడ్యుయేట్ విద్యార్థులకు తమ పరిశోధనలను ప్రదర్శించడానికి సహచర్లతో చర్చలకు పాల్గొనడానికి, నిపుణుల నుండి విలువైన సూచనలను పొందడానికి గొప్ప అవకాశం అందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఇంచార్జీ విసి డాక్టర్ ఆర్ శారద జయలక్ష్మి దేవి, ముఖ్యఅతిథిగా ఐసిఏఆర్ డిప్యూటీ డైరెక్టర్ జనరల్ డాక్టర్ రాజ్బీర్ సింగ్, డాక్టర్ ఇంద్రమణి, వసంతరావు నాయక్ మరాట్వాడా కృషి విద్యపీట్ మహారాష్ట్ర, డాక్టర్ వి పలనిముత్తు, డైరెక్టర్, ఎన్ ఐ ఎఫ్ టి ఇ యం, తంజావూర్, ప్రిన్సిపల్ సైంటిస్ట్ డాక్టర్ హరికిషన్ సుదిని, ప్రిన్సిపల్ సైంటిస్ట్ ఇక్రిసాట్ డాక్టర్ మనీష్ కె పాండే, హాజరవుతారని వెల్లడించారు.

రాజకీయాల కోసం విశ్వవిద్యాలయాల్ని వాడొద్దు

ప్రజాశక్తి - క్యాంపస్ : రాష్ట్రంలోని అనేక విశ్వవిద్యాలయాల్లో చంద్రబాబు జన్మదిన వేడుకలు నిర్వహించబడ్డాయని, విద్యా వ్యవస్థను నడిపించాల్సిన ఇన్చార్జి ఉపకులపతులు, రిజిస్ట్రార్‌ల చేతుల మీదుగా ఈ వేడుకలు జరగడం సిగ్గుచేటు చర్యగా ఏబీవీపీ భావిస్తోందని విశ్వవిద్యాలయాల కన్వీనర్ కామిరెడ్డి తరుణ్ విమర్శించారు. ఈ వేడుకల్లో పాల్గొన్న యూనివర్సిటీ అధికారులపై చర్యలు తీసుకోవాలని ఎబివిపి డిమాండ్ చేస్తుందన్నారు.

తిమ్మప్ప దేవాలయ పునర్నిర్మాణంపై చర్చిస్తా

ప్రజాశక్తి - రామచంద్రపురం: చంద్రగిరి మండలం, తొండవాడ సమీపంలోని పురాతన తిమ్మప్ప దేవాలయాన్ని పునర్మించడంకోసం టిటిడి పాలకమండలిలో చర్చిస్తామని పాలకమండలి సభ్యులు భాను ప్రకాష్ రెడ్డి అన్నారు. అత్యంత పురాతన తిమ్మప్ప దేవాలయం తొండవాడ వద్ద వుంది. అన్నమయ్య వారసుడు చిన్నన్నచే నిర్మించబడిన తిమ్మప్ప దేవాలయాన్ని ఆదివారం భాను ప్రకాష్ రెడ్డి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తిమ్మప్ప దేవాలయ పరిరక్షణ కమిటీ ఆధ్యక్షుడు మునిగంగిరెడ్డి, సభ్యులు సుబ్రమణ్యం యాదవ్, పాదిరి ధనంజయ రెడ్డి, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి కె.వెంకటముని, నాయకులు దీనదయాళ్ నాయుడు దొరస్వామి, శానంబట్ల మురళీ రెడ్డి, టి.ఎ.ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

రైతు ఉత్పత్తి దారుల సంఘాలతో అభివృద్ధి

ప్రజాశక్తి - బుచ్చినాయుడు కండ్రిగ: బుచ్చినాయుడు కండ్రిగ మండలం వెలుగు కార్యాలయంలో మండలంలోని చిన్న, సన్నకారు రైతు మహిళలతో ఏర్పాటు చేసిన రైతు ఉత్పత్తి దారులు సంఘాల లీడర్లుతో సోమవారం సమావేశం నిర్వహించారు. ఈ సమా వేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఏరియా కోఆర్డినేటర్ వనజాక్షి మాట్లాడుతూ రైతు ఉత్పత్తి దారులు సంఘాలు పొదుపులు సక్రమంగా చేసుకొంటూ చిన్న చిన్న అవసరాలుకు విత్తనా లు, ఎరువులు కొరకు అప్పులు తక్కువ వడ్డీతో పొందవచ్చని తెలిపారు. అభివృద్ధి చెందేం దుకు సంఘాల లీడర్లకు వివిధ అంశాలను కూలంకషంగా వివరించారు. ఏపియం మునె య్య మాట్లాడుతూ ప్రతి నెల 15వ తేది రైతు ఉత్పత్తి దారులు సంఘాల మొదటి లీడర్లుతో, 28వ తేదీ బోర్డ్ ఆఫ్ డైరెక్టర్లతో సమావేశాలు నిర్వహించుకోవాలని సూచించారు. ఈ సమా వేశంలో రైతు సంఘాలు లీడర్లుతోపాటు సిసిలు వెంకటరత్నం, వీరజిన్నప్ప పాల్గొన్నారు.

జ్ఞాన సముపార్జనే లక్ష్యం

ప్రజాశక్తి - ఏర్పేడు: పాతవీరాపురం, మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల వార్షికోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రీచ్ గ్లోబల్ ఫౌండేషన్ ఛైర్మన్ డాక్టర్ రమేష్ నాథ్ లింగుట్ల విచ్చేశారు. పెనుమల్లం ప్రాథమిక పాఠశాల వార్షికోత్సవానికి కూడా ఆయన హాజరై నాలుగు వేల రూపాయలు పాఠశాల వార్షికోత్సవానికి అందించారు. ఆయన విద్యార్థుల లక్ష్యం జ్ఞాన సముపార్జనే అన్నారు.

బడి ఈడు పిల్లలను బడిలో చేర్చండి

ప్రజాశక్తి - బుచ్చినాయుడు కండ్రిగ: విద్యాశాఖ అధికారి ముని సుబ్రమణ్యం మండలంలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కల్లివెట్టు పరిధిలో గల గాంధీ గిరిజన కాలనీ, మొక్కల చేను గిరిజన కాలనీలను సోమవారం సందర్శించి బడి ఈడు పిల్లలను బడిలో చేర్చాలని, 5వ తరగతి పూర్తి చేసిన విద్యార్థులను సమీప కల్లివెట్టు ఉన్నత పాఠశాలలో చేర్చాలని తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రూపేష్ కుమార్, ఉపాధ్యాయులు యువశ్రీ, మురళి, సురేష్ బాబు, లక్ష్మయ్య, మునిమస్తాన్ రెడ్డి, జగన్నాథంలు పాల్గొన్నారు.

1 నుండి శ్రీ అగస్తీశ్వరస్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలు

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో:నారాయణవనం, శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయానికి అనుబంధంగా ఉన్న శ్రీ మరగద వల్లీ సమేత అగస్తీశ్వరస్వామివారి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాలు మే 1 నుండి 10వ తేదీ వరకు జరుగనున్నాయి.

రేపటి నుండి శ్రీ భాష్యకార్ల ఉత్సవం

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో:తిరుపతి శ్రీ గోవిందరాజస్వామివారి ఆలయంలో శ్రీ భాష్యకార్ల(శ్రీ రామానుజాచార్యులు) ఉత్సవాలు ఏప్రిల్ 23 నుండి మే 2వ తేదీ వరకు జరుగనున్నాయి. ఇందులో భాగంగా ప్రతిరోజు వివిధ ప్రత్యేక కైంకర్యాలు నిర్వహించనున్నారు. మే 1న భోగి తేరు, 2న సాత్తుమొర, 3న గంధపొడి ఉత్సవాలు నిర్వహించనున్నారు.

పాఠశాలకు ...అంగన్వాడి చిన్నారులు

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : గూడూరు మండల పరిధి, విందూరు అంగన్వాడి చిన్నారులను ఆ గ్రామంలోని ప్రాథమిక పాఠశాలకు పంపించారు. ఈ సందర్భంగా అంగన్వాడి సూపర్వైజర్ హైమవతి మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు అంగన్వాడి స్కూల్లో చదివే ఐదు సంవత్సరాలు నిండిన పిల్లలను ఎలిమెంటరీ స్కూల్లో చేర్పించామన్నారు. గ్రామ పరిధిలోని ఐదు అంగన్వాడి కేంద్రాల15 మంది పిల్లలను ప్రాథమిక పాఠశాలలో చేర్పించామన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు పద్మ, సుజాత, మేరమ్మ, లక్ష్మి, కోటేశ్వరి, ఎలిమెంటరీ స్కూల్ సిబ్బంది, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఐసిడిఎస్ ఆధ్వర్యంలో పోషణ పక్వాడ

ప్రజాశక్తి - ఏర్పేడు: కొత్త వీరాపురం సచివాలయం పరిధిలోని అంగన్వాడీ కేంద్రాల్లో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో ఘనంగా పోషణ పక్వాడ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రేణిగుంట ఐసిడిఎస్ ప్రాజెక్ట్ ఆఫీసర్ కృష్ణ మంజరి మాట్లాడుతూ అంగన్వాడీల్లో గర్భిణులు, బాలింతలు, అంగనవాడికి వచ్చే పిల్లలు క్రమం తప్పకుండా ప్రభుత్వం అందించే పోషకాహారం, పాలు గుడ్లు తీసుకోవాలని, రక్తహీనత బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మోదుగులపాలెం, కోబాక, కొత్త వీరాపురం అంగన్వాడీ కార్యకర్తలు నాగభూషణమ్మ, శారద, వైష్ణవి సహాయకులు శాంతి, గౌరీ అంగన్వాడి సూపర్వైజర్ భారతి, ప్రగతి స్వచ్ఛంద సంస్థ మండల కోఆర్డినేటర్ శిరీష, సహాయకులు మురగయ్య, గర్భిణులు, బాలింతలు, తల్లులు, కిషోర్ బాలికలు పాల్గొన్నారు.

ఉచిత కేన్సర్ స్క్రీనింగ్

ప్రజాశక్తి -కోట : కోట మండలంలోని తిన్నెలపూడి పంచాయతీలో తిరుపతి స్విమ్స్ ఆసుపత్రి నుండి శ్రీ బాలాజీ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఆంకాలజీ మొబైల్ క్యాన్సర్ స్క్రీనింగ్ యూనిట్ ద్వారా ఉచిత క్యాన్సర్ వ్యాధి నిర్ధారణ వైద్య శిబిరాన్ని సోమవారం టిడిపి జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు గండవరం సుష్మా రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో తిరుపతి స్విమ్స్ ఆసుపత్రి మెడికల్ ఆఫీసర్ హరిత,స్విమ్స్ ఆసుపత్రి సిబ్బంది ప్రియాంక, నిశాంతి, రాజేశ్వరి, సర్పంచ్ కర్లపూడి నాగభూషణమ్మ, ఆశా వర్కర్లు మన్నె వెంకట రమణమ్మ, బైన.కోటేశ్వరి, ఏఎన్ఎమ్ దారా.శ్రీలక్ష్మి,ఎమ్ ఎల్ హెచ్ పీ భార్గవి,గ్రామస్థులు పాల్గొన్నారు.

నేడు ఉచిత కంటి వైద్య శిబిరం

ప్రజాశక్తి -ఏర్పేడు : యండి పుత్తూరులో సర్పంచ్ మోహనప్రియ ఆధ్వర్యంలో ఈరోజు వెన్నెలకంటి వైద్య శాల ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్యశిబిరం నిర్వహిచనున్నారు. పరీక్షలు, శస్త్రచికిత్సలు ఉచితంగా నిర్వహిస్తామని నిర్వహకులు తెలిపారు.